स्वरूप से दिया था। उस ज्ञान को ही स्मरण कर व अन्यों में प्रचार कर इन चार ऋषियों व इनसे पढ़कर ब्रह्माजी ने प्रथम वेदों का प्रचार व प्रसार किया था और तब जो परम्परा आरम्भ हुई थी, उसका ही निर्वहन महर्षि दयानन्द ने ईसा की उन्नीसवीं शताब्दी के उत्तरार्ध में किया। महर्षि दयानन्द के आविर्भाव से लगभग पांच हजार वर्ष पूर्व महाभारत का प्रसिद्ध महायुद्ध हो चुका था। इसके परिणामस्वरूप विश्व की अपने समय की एकमात्र सनातन वैदिक धर्म व संस्कषति की कालान्तर में अप्रत्याशित अवनति हुई थी। वेद विलुप्ति के कागार पर थे। वेदों के सत्य अर्थ तो प्रायः विलुप्त ही हो चुके थे तथा उनके स्थान पर कपोल कल्पित भ्रान्त अर्थ प्रचलित थे। वैदिक धर्म व संस्कषति में भी अनेक विकार आकर यह अन्धविश्वासों, कुरीतियों, पाखण्डों व सामाजिक असमानताओं सहित शिक्षा व ज्ञान–विज्ञान के क्षेत्र में बहुत अधिक अवनत अवस्था में आ गई थी। यही कारण था देश व देश से बाहर अनेक अवैदिक मतों का प्रादुर्भाव हो चुका था। सभी मत सत्य व असत्य मान्यताओं व सिद्धान्तों से युक्त थे। इन मतों के कारण लोग परस्पर मित्र भाव न रखकर एक दूसरे के प्रति शत्रु भाव ही प्रायः रखते थे। दिन प्रतिदिन इसमें वषद्धि हो रही थी। ऐसा कोई महापुरूष उत्पन्न नहीं हुआ था जो इनमें एकता के सूत्र की तलाश करता और उसका प्रस्ताव कर अपने मिथ्या विश्वासों और मान्यताओं को छोड़कर सत्य का ग्रहण करने व असत्य का त्याग करने का आह्वावन करता। यह काम महर्षि दयानन्द (1825–1883) ने अपने समय में अपनी पूरी शक्ति व प्राणों की बाजी लगाकर किया जिसका परिणाम आज का पूर्व की तुलना में अधिक उन्नत विश्व कहा जा सकता है जिसमें अनेक अन्ध विश्वास कम व दूर हुए हैं, सामाजिक कुरीतियां व विषमतायें

कम व दूर हुई हैं और ज्ञान–विज्ञान देश–विदेश में नित्य नई ऊंचाईयों को छू रहा है।

महर्षि दयानन्द ने अपने अपूर्व संकल्प, इच्छा शक्ति, वेद ज्ञान, साहस, वीरता, देश प्रेम, प्राणीमात्र के हित को सम्मुख रख कर विश्व कल्याण के लिए वेदों की ओर लौटने का सन्देश दिया। उन्होंने बताया कि वेद ईश्वर प्रदत्त सत्य व प्रमाणिक ज्ञान है। उनकी मान्यता थी कि वेद सब सत्य विद्याओं की पुस्तक है तथा वेदों का पढ़ना व पढ़ाना तथा सुनना व सुनाना सब आर्यों अर्थात् श्रेष्ठ, बुद्धिमान, ईश्वर को मानने वाले सच्चे व निष्पक्ष लोगों का परम कर्तव्य व धर्म है। वेदों की सत्यता और प्रमाणिकता के साथ ही वेदों की प्रासंगिकता और सर्वांगपूर्ण ध र्म की पुस्तक होने का प्रबल समर्थन उन्होंने युक्ति व तर्कों सहित अपने प्रमुख ग्रन्थ सत्यार्थ प्रकाश में किया है। ऋग्वेदादिभाष्य भूमिका, संस्कार विधि, आर्याभिविनय आदि उनके अनेक ग्रन्थ हैं जो सत्यार्थ प्रकाश की मान्यताओं व सिद्धान्तों के पूरक हैं। उनके साहित्य से सिद्ध होता है कि वेद पूर्णरूपेण सर्वांगपूर्ण धर्म ग्रन्थ हैं। धर्म की जिज्ञासा के लिए अन्य किसी ग्रन्थ की मनुष्यों को अपेक्षा नहीं है क्योंकि वेद ईश्वरीय सत्य वाक् होन से स्वतः प्रमाण और संसार के अन्य सभी ग्रन्थ परतः प्रमाण हैं अर्थात् सत्य व प्रमाणिकता में वेदों के समान संसार का अन्य कोई ग्रन्थ नहीं है। हां, भाषा आदि के ज्ञान की दर्षष्टि से वेदों के संस्कष्त, हिन्दी, अंग्रेजी व अन्य–अन्य भाषाओं में भाष्य व टीकाओं की सहायता ली जा सकती है। सत्यार्थ प्रकाश को भी हम संसार के सभी मनुष्यों का एक आदर्श ध र्म ग्रन्थ कह सकते हैं जिसमें वेदों की शिक्षाओं का अनुसरण करते हुए मनुष्यों के मुख्य–मुख्य कर्तव्यों पर प्रकाश डालने के साथ अकर्तव्य, अन्धविश्वासों व मिथ्या मान्यताओं का परिचय देकर उनका त्याग करने की प्रेरणा भी दी गई है। सत्यार्थ प्रकाश में ऐसा क्या है जो हमें सर्वाधिक प्रिय है? इस सम्बन्ध में अपने विचार प्रस्तुत करते हैं।

सत्यार्थ प्रकाश का आरम्भ महर्षि दयानन्द ने विस्तष्त भूमिका लिख कर दिया है। इससे महर्षि दयानन्द का सत्यार्थ प्रकाश की रचना करने का उद्देश्य तथा पुस्तक में सम्मिलित किये गये विषयों का ज्ञान होता है। वह लिखते हैं कि उनका इस ग्रन्थ को बनाने का मुख्य प्रयोजन सत्य–सत्य अर्थ का प्रकाश करना है, अर्थात् जो सत्य है उस को सत्य और जो मिथ्या है उस को मिथ्या ही प्रतिपादन करना सत्य अर्थ का प्रकाश समझा है। वह सत्य नहीं कहाता जो सत्य के स्थान में असत्य और असत्य के स्थान में सत्य का प्रकाश किया जाय। किन्तु जो पदार्थ जैसा है उसको वैसा ही कहना, लिखना और मानना सत्य कहाता है। जो मनुष्य पक्षपाती होता है, वह अपने असत्य को भी सत्य और दूसरे विरोधी मतवाले के सत्य को भी असत्य सिद्ध करने में प्रवष्त्त होता है, इसलिए वह सत्य मत को प्राप्त नहीं हो सकता। इसीलिए विद्वान, आप्तों (धर्म विशेषज्ञों) का यही मुख्य काम है कि उपदेश वा लेख द्वारा सब मनुष्यों के सामने सत्यासत्य का स्वरुप समर्पित कर दें, पश्चात् वे स्वयम् अपना हिताहित समझ कर सत्यार्थ का ग्रहण और मिथ्यार्थ का परित्याग करके सदा आनन्द में रहें। महर्षि दयानन्द ने भूमिका में इन वाक्यों में जो कुछ कहा है, उसका उन्होंने पूरे सत्यार्थ प्रकाश में पूरी निष्ठा से पालन किया है। हम समझते हैं कि इस प्रयोजन व उद्देश्य से शायद ही कोई धर्म ग्रन्थ लिखा गया हो और यदि लिखा भी गया है तो सम्प्रति उनमें अनेक अशुद्धियां व असत्य मान्यतायें, अन्य मतों के प्रति विरोध व शत्रुता का भाव, छल, कपट, लोभ व बल पूर्वक उनका धर्मान्तरण करने का विचार व अनुमति जैसे अमानवीय विचार विद्यमान है जिससे संसार में अशान्ति उत्पन्न हुई है।

सत्यार्थ प्रकाश के पहले समुल्लास व अध्याय में हम ईश्वर के मुख्य निज नाम सहित उसके सत्य स्वरूप व 100 से कुछ अधिक नामों व उन नामों के तात्पर्य के बारे में सविस्तार जानकारी प्राप्त करते हैं। इससे वेदों में अनेक ईश्वर व देवता होने की बात निरर्थक व असत्य सिद्ध होती है तथा यह विदित होता है कि एक ही ईश्वर के असंख्य गुण–कर्म–स्वभाव व सम्बन्धों के कारण उसके अनेक नाम हैं। इस अध्याय को समझ लेने पर जहां ईश्वर का सत्य स्वरूप जानकर आत्मा की तर्षप्ति होती है वहीं ईश्वर के स्वरुप, नाम व कार्यों के विषय में भिन्न भिन्न ग्रन्थों में जो मिथ्या व अन्धविश्वासयुक्त कथन है, उसका भी निराकरण हो जाता है। दूसरे अध्याय में माता–पिता व आचार्यों द्वारा कैसी शिक्षा दी जाये इसका ज्ञान कराया गया है जो अत्यन्त महत्वपूर्ण व मनुष्य व समाज के धारण व व्यवहार करने योग्य है। तीसरा समुल्लास पढ़कर ब्रह्मचर्य का महत्व व उससे लाभ, पठन पाठन वा अध्ययन–अध्यापन सहित सत्य व असत्य ग्रन्थों का भी परिचय मिलता है और पढ़ने वा पढ़ाने की रीति का भी ज्ञान होता है। सत्यार्थ प्रकाश के चौथे समुल्लास में युवावस्था में विवाह और गष्हस्थ आश्रम के सद् सद् व्यवहारों की शिक्षा दी गई है। पांचवा अध्याय गष्हस्थाश्रम का निर्वाह कर इसके कर्तव्यों व दायित्वों से मुक्त होकर वानप्रस्थ एवं संन्यास आश्रम में प्रवेश व उसके महत्व व विधान को विस्तार से समझाया गया है। इस विश्व प्रसिद्ध ग्रन्थ का छठा अध्याय प्रजा व राजधर्म विषय पर है जिसमें वेद व मुख्यतः मनुस्मर्षति के आधार पर शासन व्यवस्था पर प्रकाश डाला गया है जिसे पढ़कर अनेक बातों में यह वर्तमान की व्यवस्था से भी श्रेष्ठ प्रतीत होती है। सातवां समुल्लास ईश्वर प्रदत्त ज्ञान वेद और ईश्वर के स्वरूप के बारे में वेद, युक्ति, तर्क तथा ज्ञान–विज्ञान से पुष्ट ईश्वर के स्वरूप पर प्रकाश डाल कर श्रोता की इस विषय में पूर्ण सन्तुष्टि कराता है जिससे संसार के अन्य एतदसम्बन्धी ग्रन्थ निरर्थक

से प्रतीत होते हैं। आठवां समुल्लास वैदिक सषष्टि विज्ञान से सम्बन्धित है जिसमें जगत की उत्पत्ति, स्थिति व प्रलय पर ज्ञान व विज्ञान से परिपूर्ण प्रकाश डाला गया है। यह ज्ञान संसार के अन्य सभी ध ार्म ग्रन्थों में प्रायः नदारद है जिससे उनकी न्यूनता व अपूर्णता प्रकट होती है।

सत्यार्थ प्रकाश ग्रन्थ के नवम समुल्लास में विद्या, अविद्या, बन्धन तथा मोक्ष, जन्म, मष्त्यु, लोक व परलोक की ज्ञान से पूर्ण व्याख्या प्रश्नोत्तर शैली में कर वैदिक ज्ञान का संसार से लोहा मनवाया गया है। दसवें समुल्लास में आचार, अनाचार, भक्ष्य और अभक्ष्य आदि अनेक विषयों पर प्रकाश डाला गया है। ग्याहरवां समुल्लास भारतवर्षीय नाना मत–मतान्तरों की अज्ञानपूर्ण मान्यताओं का परिचय कराता है और साथ हि उनका युक्ति व प्रमाणों से खण्डन किया गया है जिसका उद्देश्य सत्य का ग्रहण व असत्य का त्याग कराना मात्र है। बारहवें, तेरहवें व चौदहवें समुल्लासों में कमशः चारवाक–बौद्ध–जैन, ईसाई व मुस्लिम मत का विषय प्रस्तुत कर सत्य के ग्रहणार्थ उनकी कुछ मान्यताओं का परिचय दिया गया है। इस प्रकार सत्यार्थ प्रकाश का अध्ययन करने पर मनुष्य को अपने कर्तव्य व धर्म का पूर्ण बोध होने के साथ अन्य मतों का परिचय भी मिलता है। सत्यार्थ प्रकाश के अनुरूप अन्य कोई ग्रन्थ संसार में नहीं है। इससे सत्य धर्म का निर्णय करने व उसका पालन करने का ज्ञान होता है जिससे मानव जीवन सफल होता है। सत्यार्थ प्रकाश वेदों पर आधारित ग्रन्थ है, इसमें दी गई मान्यतायें सार्वभौमिक है और विश्वस्तर पर इनका पालन होने से अशान्ति दूर होकर विश्व में शान्ति की स्थापना की पूर्ण सम्भावना परिलक्षित होती है। सत्यार्थ प्रकाश पढ़कर मनुष्य सत्य विधि से ईश्वरोपासना करने वाला भक्त, वायु–जल–पर्यावरण का शुद्धि कर्ता, माता–पिता–आचार्य–विद्वानों–सच्चे–संन्यासियों की सेवा करने वाला, देश भक्त, समाज सेवी, ज्ञान–विज्ञान का पोषक व धारणकर्ता, स्त्रियों को आदर व सम्मान देने वाला तथा वैदिक गुणों से धारित स्त्रियों को माता के समान मानकर उनका सम्मान करने वाला आदि अनेकानेक गुणों वाला मनुष्य निर्मित होता है। यह कार्य सत्यार्थ प्रकाश व वेद करते हैं जो अन्य किसी प्रकार से नहीं होता। सत्यार्थ प्रकाश का उद्देश्य किसी मत–मतान्तर का विरोध न कर केवल सत्य को प्रस्तुत करना व उसका पालन करने के लिये लोगों को प्रेरित करना है, यही इस ग्रन्थ की संसार के अन्य सभी ग्रन्थों से विशिष्टता है। हम सत्यार्थ प्रकाश को देवता कोटि के मनुष्यों द्वारा रचित ग्रन्थों में सर्वोत्तम ग्रन्थ पाते हैं, इसलिये हमें यह ग्रन्थ सर्वाधिक प्रिय है। इसके लेखक महर्षि दयानन्द में आदर्श महापुरूष के सभी दिव्य गुण व क्रियायें विद्यमान होने व उन्होंने समाज, देश व विश्व की उन्नति के लिए जो अवदान वा योगदान दिया है, इस कारण उन्हें सर्वोत्तम आदर्श महापुरूष मानते हैं।

महर्षि दयानन्द ने वैदिक विचारध ारा, मान्यताओं व सिद्धान्तों के प्रचार प्रसार के लिए 10 अप्रैल, सन् 1875 को मुम्बई में आर्यसमाज की स्थापना की थी। आर्यसमाज ने वेदों के प्रचार प्रसार, कुरीति उन्मूलन, सामाजिक विषमता दूर कर समरसता स्थापित करने सहित देश को स्वतन्त्र कराने में प्रमुख भूमिका अदा की है। सम्प्रति समय के साथ कुछ शिथिलतायें भी संगठन में आयीं हैं जिसको दूर करना नितान्त आवश्यक है जिससे कि प्रभावशाली तरीके से वेदों का प्रचार प्रसार हो और संगठन सुदष्ढ़ एवं आदर्श बने। महर्षि दयानन्द, सत्यार्थप्रकाश और आर्यसमाज की सबसे बड़ी विशेषता यह है कि यह पूर्ण अंहिसात्मक संगठन है और प्रेम व सदभावपूर्वक ज्ञान का प्रचार करता है। इसके मूल में अपनी संख्या बढ़ाने हेतु हिंसा, लोभ, लालच, छल व प्रपंच वर्जित हैं। यह प्राणी मात्र के प्रति दया रखता है। कोई भी सच्चा आर्यसमाजी मांसाहार व मदिरापान, अण्डे व अभक्ष्य पदार्थों का सेवन नहीं करता। आर्यसमाज व वैदिक धर्म के दरवाजे सभी मतों के अनुयायियों के लिये खुले हैं। कोई भी यहां आकर सदाचरण कर धर्म, अर्थ, काम व मोक्ष की प्राप्ति के लिए साधना कर सफलता प्राप्त कर सकता है। आर्यसमाज ने दलितों सहित सभी वर्णों के बन्धुओं वैदिक विद्वान बनाने के साथ पुरोहित बनाया है और सभी स्त्रियों को वेद विदुषी भी बनाया है। अनेक कार्यों में यह भी उसका अभूतपूर्व कार्य है। हम यहां यह भी कहना चाहते हैं कि विश्व भर में चर्चित योग वेदों की ही देन हैं। महर्षि पतंजलि के योग दर्शन का आधार वेद ही हैं। संसार का कोई मनुष्य यह नहीं कह सकता कि वह योग को स्वीकार नहीं करता। सबके जीवन में कहीं अधिक व कहीं कुछ कम योग समाया हुआ है। किसी न किसी रूप में आसान, व्यायाम व प्राणायाम सभी करते हैं। योग के दो अंग यम व नियम तथा इनके उपांग अंहिसा, सत्य, अस्तेय, ब्रह्मचर्य, अपरिग्रह, शौच, सन्तोष, तप, स्वाध्याय और ईश्वर प्राणिध ान को भी प्रायः संसार के सभी लोग मानते व इन पर आचरण करते हैं। अतः हमारा मानना है कि संसार के सभी मतों के लोग आंशिक रूप से योग करते हैं। जो योग से परहेज करते हैं उन्हें योग को पूर्णतया अपने जीवन का अंग बनाना चाहिये। इसमें उन्हीं का लाभ व कल्याण है। हम यह भी कहना चाहते हैं कि हम आज जो कुछ हैं, उसमें महर्षि दयानन्द, सत्यार्थप्रकाश और आर्यसमाज की महत्वपूर्ण भूमिका है। लेख विस्तष्त हो गया है अतः इन्हीं शब्दों के साथ हम लेखनी को विराम देते हैं और सभी पाठकों से आग्रह करते हैं कि सत्यार्थप्रकाश का जीवन में बार–बार पाठ करें। इससे आपको वह मिलेगा जो संसार के अन्य ग्रन्थों का अध्ययन करने से नहीं मिल सकता।

**–मनमोहन कुमार आर्य**

# అన్యమతస్థుల గుండెల్లో రైళ్లు

- ఎం.వి.ఆర్. శాస్త్రి

**మదన్‌మోహన్ మాలవ్యా, లాలా లజపతిరాయ్ వంటి మహామహుల ప్రేరణ, పూనికలతో స్వామి శ్రద్ధానంద 'శుద్ధి'ని ఒక ఉద్యమంగా చేపట్టింది 1923లో. కాని దానికి బీజాలు పావు శతాబ్దం కిందటే పడ్డాయి. జాతీయ దృష్టిని అంతగా ఆకర్షించలేదనే కాని అదీ ఉద్యమ స్థాయిలోనే సాగింది. తొలి ఉద్యమానికి పెద్ద దిక్కు పూర్వాశ్రమంలో శ్రద్ధానంద సన్యాసే.**

మాప్లాలో ముస్లిం మతోన్మాదుల బీభత్సం చూశాక, బలవంతపు మత మార్పిడులకు ప్రతిక్రియగా మహమ్మదీయులపై గురి పెట్టి సంఘటన, శుద్ధి ఉద్యమాలు లేచాయని చాలామంది అనుకుంటారు. నిజానికి ఆ ఉద్యమాల తాత్త్విక భూమిక విశాలమైనది. సామాజిక దురాచారాలు, తగని వివక్ష, ఛాందస మత మౌఢ్యాల మూలంగా హిందూ సమాజానికి దూరమైన నిమ్న కులాలను, ఇతర సామాజిక వర్గాలను తిరిగి అక్కున చేర్చుకుని, హిందూ సమాజాన్ని సంఘటితం చేసేందుకు దయానంద సరస్వతి స్వామి స్ఫూర్తితో 19వ శతాబ్దం చివరిలో ఆర్యసమాజ్ గొప్ప కదలిక తెచ్చింది. దాని ఆలోచనా రీతిని, అనుసరించిన మార్గాన్ని, సాధించిన విజయాలను ***"Hindu Sangathan: Saviour of the Dying Race"*** అనే గ్రంథంలో శ్రద్ధానంద ఇలా వివరించాడు;



*అస్పృశ్యత దురాచారం హిందువుల ప్రతిష్ఠకు కళంకం. దాని పాపాన్ని ఇప్పుడు మొత్తం భారత జాతి భరిస్తున్నది. స్వరాజ్యం డిమాండును మన రాజకీయ నాయకులు ఎప్పుడు లేవనెత్తినా ఈ స్వయంకృత పాపాన్ని ఎత్తిచూపి వారి నోరు మూయిస్తున్నారు. తమలో మూడో వంతు జనాభాను కాళ్లకింద అణగదొక్కే వారికి విదేశీయుల క్రూరత్వం గురించి ఫిర్యాదు చేసే హక్కు సహజంగానే ఉండదు.*

*ఇంతకీ ఈ అంటరానివాళ్లు ఎవరు ? జాగ్రత్తగా నిష్పాక్షికంగా పరిశీలన చేస్తే హిందువులలోని పై మూడు కులాల వారి గోత్రాలకే అస్పృశ్యులు కూడా చెందుతారని అర్థమవుతుంది. మనం నీచంగా చూసే భంగీ, ఢేడ్ వంటి కడమ కుల వర్గాలతో సహా! బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాల వారూ అంటరానివారూ ఒకే పూర్వీకుల సంతతి వారన్నమాట. నైతిక పతనం వల్ల, అసహ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్ల 'అస్పృశ్యులు' సామాజికంగా దిగజారారు. తమ నైతిక వర్తనను, జీవన విధానాన్ని వారు సంస్కరించుకుంటే పూర్వస్థితిని వారు తిరిగి పొందటానికి ఏ అవరోధమూ ఉండటానికి వీల్లేదు. మహాప్రభు చైతన్య, కబీర్, నానక్, గురుగోవింద్ వంటి వారు ఈ విషయమై చెప్పిన హితోక్తులు హిందూ సమాజం పెడచెవిన పెట్టింది.*

*అప్పుడు అవతరించాడు మహా సంస్కర్త దయానంద సరస్వతి. గుణకర్మల అనుసారం వర్ణ వ్యవస్థను నాలుగు రీతుల విభజించిన ఆర్య ధర్మాన్ని ఆయన సుప్రతిష్ఠితం చేసి సర్వమానవ సమానత్వాన్ని చాటి చెప్పాడు. ఆ ఆచార్యుడు కార్యరంగంలో దిగే నాటికి హిందూ ధర్మం నుంచి ఒక ప్రవాహం క్రైస్తవం వైపు మరలిపోతున్నది. హిందూమత దురహంకారానికి గురి అయిన సామాజిక వర్గాలను క్రిస్టియన్ మిషనరీలు ఆకట్టుకుని, తమ మతంలోకి అనేక మార్గాల్లో మార్పించేవారు.*

*అంతవరకూ రామ్‌చరణ్ చమర్‌గా ఉన్న అంటరానివాడు తన నెత్తిమీద కొప్పును కత్తిరించి, నుదుటి మీద నీళ్లతో రెండు రేఖలు రాయించుకుని, పీటర్‌గానో పాల్‌గానో మారి, గొడ్డుమాంసం తినసాగగానే అతడి లెవెలు మారిపోతుంది. బ్రాహ్మణులతో కరచాలనం చేసి, అగ్రవర్ణాల వారి సరసన ఒకే తివాచి మీద కూచుని, వారి బావుల నుంచి తానూ నీళ్లు తోడుకునే స్థాయి అతడికి వస్తుంది. అది చూసి చమర్, ఢేడ్, దోమ్, వసివంటి అస్పృశ్యవర్గాల నుంచి ఎన్నో వేల మంది క్రైస్తవ మతం పుచ్చుకున్నారు.*

*ఈ ధోరణిని అడ్డుకోవటానికి ఆర్య సమాజంలో మేము నడుము కట్టాము. సిక్కుల్లోని రహతియా తెగతో శుద్ధి కార్యం మొదలు పెట్టాము. వారి పూర్వీకుడిని గురుగోవింద్ సింగే స్వయంగా తన కరవాలపు అమృతంతో పునీతుడిని చేశాడు. అయినా మతం మారాక వారిని తమ సరసన ఖాల్సావారే కూచోనివ్వడం లేదు. క్రీ.శ. 1896లో వారు తమను శుద్ధిచేసి ఆర్య ధర్మంలోకి తీసుకోవలసిందిగా ఆర్యసమాజ్‌ను అర్థించారు. మేము వారిని ఆర్యసమాజ్‌లోకి స్వీకరించి, సామాజికంగా మతపరంగా పూర్తి హక్కులు దఖలు పరచాము.*

*దాని పర్యవసానంగా ఆర్య సమాజికులు ఎన్నో ఇబ్బందులు, అనేక రకాల ప్రతిఘటనలు ఎదుర్కోవలసి వచ్చింది. వారిని అందరూ వెలివేశారు. అయినా పట్టువదలక ముందుకు పోయేసరికి పరిస్థితి మారింది. వ్యతిరేకించినవారే మెత్తపడ్డారు. క్రీ.శ. 1898 చివరికల్లా కొన్ని వేల మంది రహతియాలను హిందూ సమాజంలోకి తిరిగి తీసుకురాగలిగాము.*

*దీని తరవాత పంజాబ్‌లోని సియాల్ కోట్‌లో అంటరాని కులమైన మేఘ్‌లో మతాంతతీకరణ అయిన వారి మీద*

*ఆర్యసమాజ్ 1903లో దృష్టి పెట్టింది. అక్కడా మొదట్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. ఆర్య మహాశయులను నతాయించే వనిలో మహమ్మదీయులు కూడా హిందువులతో చేతులు కలిపారు. శుద్ధి జరిగిన వారి సంఖ్య అర లక్షకు చేరాక ఇక చేయగలిగింది లేక ప్రతికూలత సమసిపోయింది. అదే మాదిరిగా ముజఫర్‌నగర్, ముల్తాన్ జిల్లాలో ఓడులను, పంజాబ్ కొండ ప్రాంతాల్లో దొమ్మాలను వేల సంఖ్యలో శుద్ధిచేసి, స్వధర్మంలోకి తిరిగి తేగలిగాము. కాశ్మీర్ స్టేట్‌లోని మేఘ్‌ల అభ్యున్నతికి జమ్మూ తదితర ప్రాంతాల్లో పెద్ద ఉద్యమం నడిచింది. నలభై వేల మంది ఆర్యధర్మంలోకి తిరిగి వచ్చారు. పంజాబ్ ముందుండి నడిపించిన ఈ ఉద్యమ ప్రభావం ఎంత అంటే - ఆర్య సమాజికుల ప్రతిబంధకం కారణంగా తమ మతాంతరీకరణ కార్యక్రమం యు.పి.లోని ఆగ్రా, ఔధ్ వగైరా ప్రాంతాల్లో కుంటుపడిందని 1921 జనాభా లెక్కల సేకరణ సందర్భంలో క్రిస్టియన్ మిషనరీలు మొత్తుకున్నారు. ఢిల్లీ సహా అనేక నగరాల్లో, రాష్ట్రాల్లో ముమ్మరంగా సాగించిన శుద్ధి ప్రభావం వల్ల 1911 జనాభా లెక్కలతో పోల్చితే ముస్లిం భంగీల సంఖ్య తగ్గి హైందవ భంగీల సంఖ్య పెరిగింది.*

**[*Hindu Sangathan, Saviour of the Dying Race, Shraddhananda Sanyasi,* pp.84-89]**

సహజంగానే అది పెద్ద సంచలనం. హిందూ మతం అన్యమతాల భోజ్యం అని అప్పటిదాకా బయటివారు అనుకుంటూ వచ్చారు. క్రైస్తవం, ఇస్లాంల వలె హిందుయిజానికి ఒక ప్రవక్త లేడు; ఒక పవిత్ర గ్రంథం లేదు; ఒక కట్టుబాటు లేదు; చుట్టుముట్టిన సవాళ్లను గుర్తించి, తనను తాను కాపాడుకోవాలన్న ధ్యాసా లేదు; కాబట్టి ఆ కాఫిర్ల సముదాయాన్ని ఒక మతంగా గుర్తించాల్సిన పనే లేదు అన్న చులకనభావం వారిది. దీనికి తగ్గట్టు బయటికి పోయేవారిని ఆపాలని గాని, కొత్తవారిని తమలోకి ఆకర్షించాలని గాని హిందువులు ఏనాడూ ప్రయత్నించకపోవటం ఇతర మిషనరీ మతాలకు బాగా అలుసైంది. హిందువులు 'ధిమ్మీ'లు కాబట్టి 'సత్యమైనమతం' వైపు తేరిపార చూసే హక్కే వారికి లేదని, సత్య ప్రమాణాన్ని, సిసలైన ఏకైక విశ్వాసాన్ని అనుసరించే 'ముమిన్'లు అయినందున మహమ్మదీయుల మీద హిందువులను 'సత్య' మార్గంలోకి మరలించే దైవదత్త బాధ్యత ఉన్నదని ముస్లిం మతస్థుల భావన.

అనేక శతాబ్దాలపాటు సాగిన స్థితిగతులు ఒక్కసారిగా మారాయి. **సత్యార్థ ప్రకాశ్** పవిత్ర గ్రంథంగా, దయానంద సరస్వతి ప్రవక్తగా, విశ్వాన్ని ఆర్యమయం చేయటం ధ్యేయంగా, 'ఆర్యసమాజ్' రంగంలోకి దిగి, మిషనరీ మతాలకు దీటుగా మతాంతరీకరణలకు, మారిన వారి ఘర్‌వాపసీలకు ఉద్యమించటం ఇతర మతాల వారికి కంటగింపయింది.

'శుద్ధి' ప్రక్రియ ఎప్పటి నుంచో ఉంది. సాధారణంగా అది సముద్రాన్ని దాటటం, తినకూడనిదాన్ని తినడం, చేయకూడని పని చేయడం వంటి నిషిద్ధ కార్యాలకు పాల్పడిన వారికి ప్రాయశ్చిత్త కర్మకాండకే పరిమితమైంది. అంతదాకా వ్యక్తులకు పరిమితమైన ప్రక్రియను కాస్తా - మొత్తంగా సామాజిక వర్గాల మీద గురిపెట్టి, అన్యమతాల వారు పట్టుకుపోయిన వారిని వెనక్కి తెచ్చుకునేందుకు, కుల వ్యవస్థకు అట్టడుగున అణచిపెట్టిన దళిత వర్గాలను దగ్గరికి తీసుకునేందుకు ఒక మహోద్యమంగా రూపుదాల్చటంతో అన్యమత ప్రచారకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. అంతవరకూ రకరకాల ప్రలోభాలతో, ఒత్తిళ్లతో మతాంతరీకణలు ముమ్మరంగా సాగి, తమ వారిని కోడిపిల్లల్లా ఎత్తుకుపోతున్నా పట్టించుకోకుండా మొద్దు నిదురపోయిన హిందూ సమాజంలో చలనం వచ్చింది. హిందూ మహాసభ పూనిక వల్ల జిల్లా, గ్రామ స్థాయిల్లో ఎల్లెడలా వ్యాయామశాలలు, మార్షల్ విద్యల తర్ఫీదు కేంద్రాలు వెలిసి పిరికి హిందువులు కాస్తా దెబ్బకు దెబ్బ తీసి దేనికైనా రెడీ అనే స్థాయికి పోరాట సన్నద్ధం కావటం వల్ల హిందూ వ్యతిరేక శక్తులకు తెలియని భయం ఆవహించింది. సామాజిక ఉద్రిక్తత క్రమేణా హెచ్చింది.

సరిగా ఈ కారణంవల్లే మహాత్మాగాంధి 'శుద్ధి', 'సంఘటన', ఉద్యమాలను తీవ్రంగా వ్యతిరేకించాడు. కమ్యూనల్ విభజన గీతలు గట్టిపడి, మైనారిటీల్లో అభద్రతా భావం కలుగుతుంది కాబట్టి 'శుద్ధి', 'సంఘటన', భావాలు ప్రమాదకరమైనవని ఆయన గట్టిగా వాదించాడు. కాని, అప్పటి పరిస్థితుల్లో ఆయన సుద్దులు పెద్దగా పని చేయలేదు. మనకు కావలిసింది గాంధీ సలహాలు కాదు... 'గీత'లో భగవానుడు చేసిన బోధనే ఇప్పుడు మనం అనుసరించాలి... హిందువులు పిరికితనాన్ని వదిలి రాణాప్రతాప్, శివాజిలను ఆదర్శంగా తీసుకుని మగటిమి చూపాలి - అంటూ **సుధాకర్, అభ్యుదయ, లీడర్** వంటి పత్రికలు ఆవేశపూరితంగా రాసిన రాతలు హిందూ సమాజాన్ని ఉగ్రూతలూగించాయి.

*"హిందూ సమాజాన్ని సంరక్షించటం ఇప్పుడున్న అతి ప్రధాన ప్రశ్న... హిందూ సమాజాన్ని శక్తివంతం చేయటానికి మనం కొత్త మార్గాలను అన్వేషించాలి. విడివిడిగా ఉన్న వివిధ వర్గాలను, శక్తులను ఒక దగ్గర చేర్చి, మొత్తం సమాజాన్ని దుర్భేద్యంగా సంఘటితం చేయాలి"* అని ప్రబోధిస్తూ - **సంగఠన్ కా బిగుల్** పేర స్వామి సత్యదేవ్ పరివ్రాజక రాసిన పుస్తకం లక్షల కాపీలు అమ్ముడయ్యాయి. *హిందూ సంగఠన, శుద్ధిలకు సంబంధించిన ప్రతి సభలోనూ అందులోని భాగాలను చదివి వినిపించేవారు.*

[*Anxious Hindu Masculinities in Colonial North India: Shuddhi and Sangathan Movements, Charu Gupta*]

*విభిన్న దృక్పథాలు కలిగిన హిందీ పత్రికలు హిందువులు సంగఠితం కావలసిన అవసరాన్ని ఒక్క గొంతుతో నొక్కి చెప్పాయి. వివిధ వర్గాల, వేరువేరు తరగతుల హిందువుల మధ్య ఐక్యత హిందూ - ముస్లిం ఐక్యత కంటే ఎక్కువ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. 'మతపరమైన ఐకమత్యమే సాంస్కృతిక, జాతీయ ఐక్యతగా వికసించే ఇండియా లాంటి దేశంలో 'శుద్ధి' ఉద్యమం మతానికి, మత విశ్వాసానికి సంబంధించిన విషయంకాక... ఒక రాజకీయ, జాతీయ ఉద్యమంగా విస్తృత ప్రాముఖ్యం సంతరించు కుంటుంది' అని హిందూ మహాసభ నాయకుడు వి.డి.సావర్కర్ నూతన శక్తిని సిద్ధాంతీకరించాడు.*

- ఎం.వి.ఆర్.శాస్త్రి

# 'మా జంధ్యాలు తెంపండి'

Early in 1923 there were serious communal clashes in Multan and Amritsar. Later in the year the Muslims started a definite communal movement called Tanzeem and Tabligh in order to organise the Muslims into a virile community. As a counter point to this the Sangathan movement sprang up among the Hindus for promoting physical culture and removing social abuses. Swami Shraddhananda vigorously carried on the Suddhi movement... with a view to bringing back within the Hindu fold those who had renounced Hindu faith and were converted into Islam. The Sangathan and Suddhi movement were denounced by the Muslims...
**[*History of Freedom Movement*, R.C.Majumdar,** vol.III.p.225-26]

*1923 మొదట్లో ముల్తాన్, అమృత్‌సర్‌లలో తీవ్రమైన మత ఘర్షణలు చెలరేగాయి. అనంతరం ఆ ఏడే మహమ్మదీయులను మగటిమి గల సముదాయంగా సంఘటితపరచేందుకు టాంజిమ్, తబ్‌లీగ్ పేర ముస్లింలు కచ్చితంగా కమ్యూనల్ అయిన ఉద్యమాన్ని మొదలెట్టారు. దానికి ప్రతిగా హిందువులలో దేహదార్ఢ్యాన్ని పెంచేందుకు, సామాజిక చెడుగులను తొలగించేందుకు 'సంఘటన' ఉద్యమం లేచింది. హిందూ ధర్మాన్ని వదిలి ఇస్లాంలోకి మారిన వారిని*

*హిందూ సమాజంలోకి తిరిగి తెచ్చేందుకు స్వామి శ్రద్ధానంద శుద్ధి ఉద్యమం సాగించాడు. 'సంఘటన' 'శుద్ధి' ఉద్యమాలను ముస్లింలు తెగనాడారు.*

1920ల దశకంలో హిందూ మహమ్మదీయ వర్గాల్లో పోటాపోటీగా సాగిన ఉద్యమాల వల్ల దేశంలో తీవ్రమైన ఉద్రిక్తత నెలకొంది. అనేక హింసాత్మక ఘర్షణలకు అది దారితీసింది. హిందువుల 'సంఘటన' 'శుద్ధి' ఉద్యమాలకు భయపడి, వాటి తాకిడిని తట్టుకునేందుకే ముస్లింలు 'టాంజిమ్', 'తబ్లిగ్'లను చేపట్టారని కొంతమంది మేధావులు వాదిస్తుంటారు. దేశంలో గాంధీగారు కష్టపడి తీసుకొచ్చిన మత సామరస్యాన్ని, సుహృద్భావ వాతావరణాన్ని, హిందూ ముస్లిం సఖ్యతను చెడగొట్టింది దుందుడుకు హిందూ తీవ్రవాదులేనని ఆ ప్రచారాన్ని నమ్మి చాలామంది పొరబడుతుంటారు. ఏది ముందు, ఏది వెనక... దేనికి ఏది ప్రతిక్రియ అన్నది ఆర్.సి.మజుందార్ ***History of Freedom Movement*** 3వ సంపుటంలో రాసిన పై వాక్యాలను బట్టి విస్పష్టమవుతుంది.

కారణాంతరాల వల్ల ఇస్లాం మతం పుచ్చుకున్నా, ఇంకా పూర్వపు హిందూ ఆచారాలను, వ్యవహారాలను పాటిస్తూ, పాత వాసనల నుంచి బయటపడని నయా ముస్లింలకు బుద్ధి సుద్ధి చేసి, ఇస్లామిక్ విశ్వాసాలు, సెంటిమెంట్ల పట్ల వారికి మక్కువ కలిగించి నూటికి నూరుపాళ్ల మహమ్మదీయులుగా తీర్చిదిద్దటం... సంఖ్యాపరంగా అల్పసంఖ్యాకులైనా పూర్వ ప్రాభవానికి తగ్గట్టు తన ప్రాధాన్యాన్ని నిలబెట్టుకోగల శక్తివంతులుగా ముస్లింలను తయారుచేయటం, తబ్లీగ్, టాంజిమ్ ఉద్యమాల ప్రధాన లక్ష్యం.

"Listen my dear Hindu brothers, listen very attentively. If you put abstacles in the path of our Tanzim movement, and do not give us our rights, we shall make common cause with Afghanistan or some other Muslim country and establish our rule over India"

*(ప్రియమైన హిందూ సోదరులారా వినండి. చాలా శ్రద్ధగా ఆలకించండి. మా టాంజిమ్ ఉద్యమం దారిలో మీరు అడ్డంకులు కల్పించి, మా హక్కులు మాకు ఇవ్వకపోయారో - మేము ఆఫ్ఘనిస్తాన్‌తోనో, మరో ముస్లిం దేశంతోనో చేతులు కలిపి ఇండియాపై మా పరిపాలన తీసుకొస్తాం)* అని లాహోర్ హిందువులకు ప్రముఖ ముస్లిం నాయకుడు డాక్టర్ సైఫుద్దీన్ చేసిన హెచ్చరిక ఆ కాలంలో మహమ్మదీయ వర్గాల ఘనఃస్థితికి సూచిక.

మహమ్మదీయులను సంఘటితపరచే హక్కు మహమ్మదీయ సంస్థలకు ఉన్నట్లే హిందువులను సంఘటితం చేసే హక్కు హిందూ సంస్థలకూ ఉంటుంది. ఇతరులను తమ మతంలోకి ఆకర్షించటం, తమ నుంచి వెళ్లిన వారిని తిరిగి వెనక్కి తెచ్చుకోవటం మహమ్మదీయులు ఎప్పటినుంచే చేస్తున్నప్పుడు హిందూ మతం నుంచి బయటికి వెళ్లిన వారిని వెనక్కి తెచ్చుకునే హక్కు హిందువులకూ ఉండంది. అనేక శతాబ్దాలుగా దేశంలో తమ సంఖ్యను మత మార్పిడుల ద్వారానే ముస్లింలు పెంచుకుంటూ వచ్చినప్పుడు అదే పనిని హిందువులూ చేపడితే తప్పు పట్టజాలరు. ముస్లింలు చేస్తే ఒప్పు అయినది హిందువులు చేస్తే తప్పు అయిపోదు.

ముస్లింలను మగటిమి గల సమాజంగా తయారుచేయాలని ఉద్యమించిన వారు... తమ ధాటిని తట్టుకోవటానికి హిందువులు కూడా శారీరక వ్యాయామాలకు, పోరాట పాటవానికి ప్రాధాన్యం ఇస్తూ పోటీ ఉద్యమం నడపటాన్ని సహించలేక పోయారు తమకు వ్యతిరేకంగా మిగతా దేశస్థులను ఏకం చేయటానికే హిందువులు పంచములను దగ్గరికి తీస్తున్నారని, తమను బలహీనపరచటానికే 'శుద్ధి' పేర తమ వారిని ఎత్తుకుపోతున్నారని మహమ్మదీయ వర్గాలు గగ్గోలు పెట్టాయి. జమీందార్లు, వడ్డీ వ్యాపారులు బెదిరించి, అక్రమంగా ఒత్తిళ్లు పెట్టి ముస్లిం మతస్థులను హిందూ మతంలోకి బలవంతంగా మార్పిస్తున్నారని, ఇరుగు పొరుగు హిందువులు ఏకమై అల్పసంఖ్యాకులైన ఫిర్యాదులు చేశారు. ముస్లింల మీద ఈక వాలినా తల్లడిల్లే కాంగ్రెసు నాయకులు ఈ ఆరోపణలను పురస్కరించుకుని నిజనిర్ధారణకు ఒక కమిటీని వేశారు. ఎన్ని విధాల ప్రయత్నించి, ఎంత కష్టపడ్డా ఆ కమిటీ వారు హిందువులపై నేరారోపణకు ప్రాథమిక రుజువులను సంపాదించలేకపోయారు.

ఏమైతేనేమి? వారిని చూసి వీరు, వీరిని చూసి వారు పోటాపోటీగా పోరాటానికి సమాయత్తం కావడంతో సామాజిక ఉద్రిక్తత హెచ్చింది. తెలియని భయం అందరినీ అవహించింది. పేర్లు, ప్రకటిత ధ్యేయాలు ఏమైనప్పటికీ ఉద్యమాల ఉద్ధతికి ప్రధాన కారణం ఎదుటివారి దాడిని కాచుకుని, తమ సంఖ్య క్షీణించకుండా చూడాలన్న ఆరాటమే. ఒకప్పుడు కుత్తుకలు కోసి, కత్తితో భయపటెట్టి కాఫిర్లను సామూహికంగా తమ మతంలోకి లాక్కున్న వారికి ఇప్పుడు తమ బలాన్ని నిలబెట్టుకోవటం కోసం, సంఖ్యను కాచుకోవటం కోసం నానా యాతన పడాల్సి రావటం ఒక రకంగా చిన్నతనమే. ఆ కాలాన ముస్లిం మహానాయకుడు, మహాత్ముడు తెగ మెచ్చిన సుగుణాల పోవు అయిన మహమ్మదలీ ఆ మాట దాచుకోకుండా అన్నాడు. అది కూడా 1923 సంవత్సరాంతాన కాకినాడ కాంగ్రెసు అధ్యక్ష పీఠం నుంచి.

"My own belief is that both sides are working with an eye musch more on the next decennial census than on heaven itself, and I sigh for the days when our forefathers setteled things by

# వైదిక కుటుంబ వ్యవస్థ

**అదిత్యై రాస్నా సీన్ద్రాణ్యా ఉష్ణీషః**

**పూషా ఉ సి ఘర్మాయ దీష్వ ॥** - యజు. 38-3

ఓ నారీమణీ ! పుడమికి నీవు కళ్ళెము వంటి దానవు. గృహస్థునికి శిరోభూషణము. భూమితో సమానంగా పోషకురాలవు. నీవు గృహ యజ్ఞంలో హృదయ పూర్వకంగా సహకరించుము.

మహిళా జగత్తును గూర్చిన ఈ భవ్యభావనలను పరిశీలించండి.

**ధ్రువాసి ధరుణేతో జజ్ఞే ప్రథమ మేభ్యో**

**యోనిభ్య ఉ అధి జాత వేదాః ॥** -యజు. 13-24

ఓ నారీమణీ ! నీవు స్థిరంగా ఉంటావు. నీవు గృహస్థునకు ఆధారం. మానవుడు మొట్టమొదట తల్లి ను?ండే జన్మిస్తున్నాడు. తరువాత ఉత్కృష్ట జ్ఞానవంతుడై గురువు మొదలైన ఆశ్రయ స్థానాల నుండి పునర్జన్మను పొందుతున్నాడు.

వేదం స్త్రీ గొప్ప తనాన్ని గౌరవాన్ని పదకొండు నామాలతో కీర్తించింది. చూడండి.

**ఇడే రన్తే హవ్యే కామ్యే చన్ద్రే**

**జ్యోతే ఉ దితే సరస్వతి మహిః విశ్రుతి**

**ఏతాతే అఘ్న్యేనామాని**

**దేవేభ్యో మాసుకృతం బ్రూతాత్ ॥** -యజు 8-43

స్త్రీకి వేదాల్లో 'అఘ్న్యా అనే పేరుంది. అంటే ఎప్పుడూ కొట్టడానికి బిధ కలిగించడానికి వీలు లేనిది అని అర్థం. మరొక పేరు **'ఇడ'** - అంటే ప్రశంసనీయమైన గుణములు కలది **'రన్తా'** - అనగా రమించుటకు యోగ్యమైనది. **'హవ్యా'** - స్వీకరించదగినది. **'కామ్యా'** -కామించుటకు యోగ్యమైనది. **'జ్యోతా'** - శ్రేష్ఠమైన శీల సంపదతో ప్రకాశించునది. **'చంద్రా'** - చంద్రునితో సమానంగా ఆనందం కలిగించునది. **'అదితా'** - అఖండ చరిత్ర కలిగి ఉండునది. **'సరస్వతి'** - ప్రసిద్ధమైన విజ్ఞాన వంతురాలు. **'మహి'** - పూజనీయురాలు, **'విశ్రుతీ'** - వివిధ గుణాలతో ప్రసిద్ధి చెందినది. ఇవన్నీ స్త్రీలకు పేర్లు. ఇట్టి ఉత్తమ గుణాలు కలిగిన ఓనారీమణీ ! భర్తనైన నాకు ఉత్తమ గుణాలను ఉపదేశింపుము.

స్త్రీలు - తాడనీయలని తులసీదాసు అభిప్రాయ పడగా ఎపుడు ఏమాత్రము దండనీయులు కారని వేదం చెబుతున్నది. అంతేకాదు పతికి ఉత్తమ గుణాలను ఉపదేశించడానికి కూడ యోగ్యురాలన్నది వేదం. వేదాల్లో స్త్రీలకు ఎంత గౌరవం యివ్వబడిందో చూడండి.

**మనుస్మృతి కూడ స్త్రీలను ఎంతో గౌరవ ఆదరణలను ప్రసాదించింది.**

**యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః ।**

**యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రాఫలాః క్రియాః ॥** మను. 3-56

స్త్రీలకు సత్కారము - గౌరవము కల గృహంలో పురుషులు విద్యా యుక్తులయి దేవ సంజ్ఞను పొంది ఆనందంతో క్రీడించుతారు. స్త్రీలకు సత్కారం లేని గృహంలో క్రియలన్నియు నిష్ఫలము లవుతాయి.

**పితృభిర్ భ్రాతృభిశ్చైతాః పతిభిర్దేవరైస్తథా ।**

**పూజ్యా భూషయితవ్యాశ్చ బహు కల్యాణ మీప్సుభిః ॥**-మను. 3-55

స్త్రీలను గౌరవపూర్వకంగా కనకాది ఆభూషణాధులచే సంతోష పెట్టడం తండ్రికి, అన్నకు, భర్తకు, మరదికి ధర్మం. గృహ కల్యాణమును కోరేవారందరు ఇలా చేస్తుండాలి.

**శోచంతి జామయో యత్ర వినశ్యత్యాశు తత్కులమ్ ।**

**న శోచంతి తు యత్రైతా వర్ధతే తద్ధి సర్వదా॥** -మను. 3-57

స్త్రీలు శోకాతురలై దుఃఖిస్తూ ఉండే కులంగాని, ఇల్లుగాని శీఘ్రంగా నశిస్తుంది. ఆనందంతోను, ఉత్సాహంతోను ఉప్పొంగుతుండే స్త్రీలు గల కులం, కుటుంబం సర్వదా వర్ధిల్లుతుంది. 'కల కంఠి కంట కన్నీరొలికిన సిరి ఇంట ఉండ నొల్లదు సుమతీ' - స్త్రీ కన్నీరు పెట్టిన ఇంటిలో సంపదలు నశిస్తాయని సుమతీ శతకం చెప్పింది.

**తస్మాదేతాః సదా పూజ్యా భూషణాచ్ఛాదనాశనైః ।**

**భూతి కామైర్నరైర్నిత్యం సత్కారేమాత్సవేషు చ ॥** -మను. 3-59

కాబట్టి ఐశ్వర్యాన్ని కోరేవారు పూజ్యా - సత్కార సమయంలోను, ఉత్సవ - పండుగల సమయంలోను స్త్రీలను భూషణ (నగలు), వస్త్ర, భోజనాదులచే ఆవశ్యంగా సత్కరించాలి అన్నది మనుస్మృతి.

'పూజ' - శబ్దానికర్థం సత్కారమని గ్రహించాలి. దినమందుగాని, రాత్రియందు గాని, ప్రథమ దర్శనమందుగాని, ఒకరి నుండి ఒకరు వేరగునపుడు గాని, స్త్రీ పురుషులు పరస్పరం ప్రీతి పూర్వకంగా 'నమస్తే' అని చెప్పి సత్కరించుకోవాలని మహర్షి దయానందుల వారు సత్యార్థ ప్రకాశంలో సుడివియున్నారు.

ఉత్తమ స్త్రీని మనుష్యులందఱి నుండి - అనగా వర్ణభేదము, కుల భేదము, మత భేదము, దేశ భేదము లేక భార్యగా గ్రహింపదగునని మనుస్మృతి చెప్పింది.

**స్త్రియో రత్నాన్యథో విద్యా సత్యం శౌచం సుభాషితమ్ ।**

**వివిధాని చ శిల్పాని సమాదేయాని సర్వతః ॥** - మను. 2-240

ఉత్తమ స్త్రీని, నానా విధ రత్నాలను, విద్యను, సత్యాన్ని, పవిత్రతను, సుభాషితాన్ని, నానా ప్రకారములైన యంత్ర విద్యల్ని - అన్ని విధాలైన కళాకౌశలాల్ని అన్ని దేశాల నుండి మనుష్యలందరి నుండి గ్రహింపవచ్చు నన్నది మనుస్మృతి. అధమ కులంలో ఉద్భవించిన అరుంధతిని వసిష్ఠ మహర్షి తన ధర్మ పత్నిగా స్వీకరించినట్లు మన పూర్వుల గాధలు చెబుతున్నాయి.

స్త్రీలలో ఉండవలసిన ఆత్మ విశ్వాసాన్ని, గృహ కృత్యాల్ని నిర్వహించడంలో వారి దక్షతను - సామర్థ్యాన్ని వేదం ఇలా వివరించింది.

**అహం కేతు రహం మూర్ధా హ ముగ్రా వివాదనీ**

**మమే దనుక్రతుం పతిః సేహనా యా ఉపాచరేత్ ॥**

-ఋ. 10-159-2

నేను ధ్వజం - ఎత్తుగా కట్టిన జెండాతో సమానంగా సమస్తాన్ని విశదం చేసేదాన్ని. నేను గృహస్థునకు శీర్ష స్థానం - ఉత్తమ స్థానంలో ఉన్నాను. నేను గొప్ప బలశాలిని, ఉపన్యాస కళా ప్రవీణురాలను. విరోధుల్ని పరాభవించగల నా బుద్ధి ననుసరించే నా భర్త మెలగుతుంటాడు.

**మమ పుత్రాః శత్రుహణో ఉ థో మే దుహితా విరాట్ ।**

**ఉతాహ మస్మిసజ్జయా పత్యౌ మే శ్లోక ఉత్తమః ॥**-ఋ 10-159-3

నా పుత్రులు శత్రువులను సర్వనాశనం చేయగలవారు. నాకుమార్తె జ్ఞాన తేజస్సుతో విరాజిల్లుతున్నది. నేను స్వయంగా విజయ శీలిని. నాభర్త శత్రు విజయ సంబంధమైన ఎంతో యశస్సును - కీర్తిని గడించి

యున్నాడు. నానడవడి ఉత్తమమైంది. గృహ కార్యాల్లో స్త్రీ ఎలా ఉండాలో వేదం చెప్పింది చూడండి.

అఘోర చక్షు రపతి ఘ్నీధి శివా పశుభ్యః సుమనాః సువర్చాః ।
వీర సూర్దేవృకామా సోన్యా శంనో భవ ద్విపదే శం చతుష్పదే॥

-ఋ. 10-85-44

ఓ నారీమణీ ! నీవు సౌమ్యదృష్టి కలిగి భర్తకు కష్టదయకురాలవు కాక మెలగవలసింది. పశుపక్ష్యాదులకు కల్యాణ కారివిగా నుండుము. శుభ మనుస్సు కలిగి, ఉత్తమ సంకల్పాలతో, ఉత్తమ తేజోవంతులైన పుత్రులను కని, మరదులను వాత్సల్యంతో పరామర్శిస్తూ అందరికి కల్యాణం - మేలు కలిగించే దానివిగా ఉండుము. నీవు భృత్యులు - సేవకులు - ఇంటి పనులు మొదలైనవి చేసే వారికి, పశువులు, పక్షులు మొదలైన వానికి శాంతిని కలిగించవలసింది.

స్త్రీలు ఎలానడచుకోవాలి ?

మనుస్మృతి స్త్రీ గృహ కృత్యాలను ఎలా నిర్వర్తించాలో బాగా చెప్పింది చూడండి.

సదా ప్రహృష్టయా భావ్యం గృహకార్యేషు దక్షయా ।
సు సంస్కృతోపస్కరయా వ్యయే చాముక్త హస్తయా ॥

-మను. 5-150

అతి ప్రసన్నత - సుముఖతతో గృహ కార్యాల్లో చతురురాలయి పదార్థాలన్నిటిని ఉత్తమ విధితో సంస్కరించుతూ - బాగుచేసికుంటూ, ఇంటిని శుద్ధంగా - పరిశుభ్రంగా ఉంచి మితవ్యయి - మితంగా ఖర్చు పేట్టేదిగా ఉండడం స్త్రీకి యోగ్యం. అవసరాన్ని అనుసరించి ఖర్చు పెట్టాలి. దుబారా ఖర్చు చేయకూడదు. అన్ని వస్తువుల్ని పవిత్రంగా ఉంచుకోవాలి. ఔషధ రూపమయిన అల్లము, జీలకర్ర, మిరియాలు, శొంఠి, ధనియాలు, కరివేపాకు, కొత్తిమెర, లవంగాలు, ఆవాలు, దాల్చిన చక్క, తులసి మొదలైన ఓషధుల్ని వినియోగించి శరీరానికి, ఆత్మకు - మనస్సుకు రోగాన్ని రాకుండా చేసే పాకాలను - వంటల్ని చేయాలి. వ్యయానికి తగిన లెక్క ఉంచి భర్త మొదలైన వారికి వినిపించాలి. ఇంటి పనివాళ్ళ చేత తగినట్లు పనిచేయించాలి. ఇంటి పనిని దేనిని చెడనీయకూడదు.

స్త్రీకి గృహిణి అనిపేరు. 'గృహిణీ గృహముచ్యతే' - గృహిణి గృహానికి యజమానురాలు. గృహ కార్యాలను, అతిథి అభ్యాగతులను ఆదరించడం మొదలైనవి ఆమె చూసుకుంటుంది. ద్రౌపది మహారాణి అయినప్పటికి రోజూ లక్షమంది అతిథి అభ్యాగతులకు - దేశ విదేశాల నుండి వచ్చే రాజులు, వారి పరివారం మొ॥ వారికి అన్నపానాదులను సమకూర్చేపని ఆమె స్వయంగా తన అజమాయిషీలో చూసికొనేదని భారతంలో ఒకచోట చెప్పబడింది. ఇక్కడ వాలెస్ మహాశయుడు చెప్పిన మాటలు ఉదాహరించదగినవిగా ఉన్నాయి.

"The hand that rocks the cradle
Is the hand that rules the world" -W.R. Wallace

ఊయల లూపిన మాతృహస్తమే విశాల విశ్వాన్ని పరిపాలిస్తుంది. ఒక అజ్ఞాతవ్యక్తి ఇలా అంటాడు.

"Behind every successful man there stands a woman who tells him that he is wrong" -W.R. Wallace

విజయుడైన ప్రతి పురుషుని వెనుక అతని లోపాలు చెప్పి అతడు సఫలుడవడానికి కారకురాలైన ఒక స్త్రీ మూర్తి ఉంటుంది.

మరికొందరు పాశ్చాత్యపండితులు స్త్రీలను గురించి చెప్పిన మాటలు ఇచట ఉదాహరించదగినవిగా ఉన్నాయి.

"The silliest woman can manage a clever man
but it needs a very clever woman to manage a fool"
-Rudyard kipling

"అవివేకురాలైన స్త్రీ మేధావియైన పురుషుణ్ణి సంబాళించ గలుగుతుంది. కాని ఒక మూర్ఖుణ్ణి సంబాళించాలంటే చాల తెలివైన స్త్రీ అవసరమవుతుంది"

"There is no slave out of heaven like a loving woman, and of all loving women, there is no such slave as a mother" -Henry word Beecher

"ఈ భూమి మీద ప్రేమిస్తూ ఉండే స్త్రీకి మించిన తాసిలేదు. ఇలా ప్రేమించే స్త్రీలందరి కంటె తల్లికి మించిన దాసి లేదు." -హెన్రీ వర్డ్ బీచర్

అంటే ఒకరిని ప్రేమించే స్త్రీ ఆవ్యక్తికి అన్ని విధాలా సేవ చేస్తుంది. ఇలా ప్రేమించే స్త్రీలందరి కంటె తల్లి మిక్కుటమైన ప్రేమ కలిగింది. కాబట్టి ఇంటిల్ల పాదికి సేవలు చేసి ఉత్తమ దాసి అనిపించుకుంటుంది. 'కార్యేషుదాసీ' అని ఇంతకు పూర్వం చెప్పుకున్నాం గదా ?

"Women have simple tastes. They can get pleasure out of the conversation of children in arms and men in love" ^ H.L. Meneken.

స్త్రీలు సామాన్యమైన అభిరుచులు కలిగి ఉంటారు. చేతుల్లోని బిడ్డలు చెప్పే మాటల వల్ల తమను ప్రేమించే పురుషుల వల్ల పరవశలై ఆనందం పొందుతారు.

-హెచ్.యల్.మెనేకెన్.

స్త్రీల నడత ఎలా ఉండాలో ఋగ్వేదంలో ఇలా చెప్పబడింది.

అధః పశ్యస్వ మోపరి సన్తరాం పాదకౌ హర
మా తే కశప్లకౌ దృశవ్ స్త్రీ హి బ్రహ్మా బభూ విధః ॥

-ఋ. 8-33-19.

ఓ సోదరీ ! పైకి చూడవద్దు అంటే గర్వపడవద్దు. క్రింది వైపు చూడుము అంటే వినయాన్ని కలిగి ఉండు. రెండు పాదాలను చక్కగా భూమి మీద పెట్టి నడుస్తూ ఉండు. చూడ తగని నీ అంగాలు - అవయవాలు ఎవరికిని చూడడానికి అవకాశం కల్గించకు. ఇట్టి వినయాన్ని కలిగి ఉంటే స్త్రీవైనా వేదవేత్తవు, పూజనీయురాలవు కాగలవు.

నేటి స్త్రీలకు ఈమంత్రార్థాన్ని గురించి ఆలోచించవలసిన అవసరమెంతో ఉంది. నేడు వారీలోకం ఎటు పోతున్నదో చూడండి. అర్థ నగ్నంగా ఇతరులెవరూ చూడరాని తమ అవయవాలను స్త్రీలు వీధుల్లో ప్రదర్శించు తున్నారు. అటువంటి వారిని చూసి ఆకర్షితులై కుర్ర కారు జులాయిగా తిరిగేవాళ్ళు వెకిలిగా నవ్వడం, వెంటపడడం, వారిని వేధించడం, సమయం దొరికితే వారిపై అత్యాచారం చేయడం వంటివి మనం చూస్తున్నాం. కనుక స్త్రీలు వస్త్రధారణ విషయంలో ఇది గమనించవలసి ఉంటుంది.

స్త్రీల నడవడియే వారి శీలాన్ని కాపాడగలదు గాని గృహ, వస్త్ర, ప్రాకారాది ఆవరణలు వారిని కాపాడజాలవని శ్రీరాముడొకచోట రామాయణంలో అంటాడు. అది సీత అగ్ని ప్రవేశ ఘట్టం. రాముడు రావణుని జయించాడు. స్నానాదులు చేయించి సీతను సర్వాలంకార నుశోభితగా చేసి శ్రీరామ దర్శనానికై తీసికొని వస్తున్నారు సుగ్రీవ హనుమదాదులు. సీతా సౌందర్యాన్ని చూచి సంతోషించాలనే ఆకాంక్షతో

వానర సైన్యం సీతకు దగ్గర దగ్గరగా వస్తున్నారు. జన సమ్మర్దం ఎక్కువైంది. ఆమెకు ముందుకు వెళ్ళడానికి కూడ వీలులేని పరిస్థితి. ఇక ఉపేక్షించ కూడదనుకొని (ఈనాడెవరైనా మహానాయకుడో, నాయకురాలో వస్తుంటే వాళ్ళను చూడడానికి జనం త్రొక్కిసలాడుతూ ఉంటే పోలీసులు 'లాఠిచార్జి' చేసినట్లుగా) సుగ్రీవాదులు వానరసైన్యంపై లాఠిచార్జి చేయించారు. ఈ దృశ్యం రాముడు స్వయంగా చూచి ఈ క్రింది మాటలు సుగ్రీవునితో అంటాడు.

**న గృహాణి న వస్త్రాణి। న ప్రాకారా స్తిరస్క్రి యాః।**
**నే దృశా రాజసత్కారా। వృత్తమావరణం స్త్రియాం॥**
**వ్యసనేషు న కృచ్ఛ్రేషు। న యుద్ధేషు స్వయంవరే।**
**న క్రతౌ న వివాహేచ। దర్శనం దుష్యతి స్త్రియాం ॥**
- రామాయణం. యుద్ధకాం. 117-26,27

స్త్రీలకు గృహ, వస్త్ర, ప్రాకారదులు ఆవరణములు - అడ్డుకావు. అంటే స్త్రీలను ఇంట మూయడం, ముసుగులతో కప్పడం, ఆకాశాన్నంటే గోడల మధ్య ఉంచడం వల్ల స్త్రీల వృత్తాన్ని - శీలాన్ని కాపాడజాలం. సద్వృత్తమే - వారి మంచి నడవడే స్త్రీలకు నిజమైన ఆవరణం, రక్షాకవచం. ఆపదలు, యుద్ధాలు, స్వయంవరం, క్రతువులు, వివాహాలు మొదలైన సందర్భాల్లో స్త్రీలు పరుల కంటబడినప్పటికి దోషంలేదు అన్నాడు రాముడు.

మనం మనశీలాన్ని ఎలా రక్షించుకోవాలో పెంపొందించుకోవాలో ఈవేదమంత్రాలు చెబుతున్నాయి. ప్రతి వ్యక్తి తన శీలరక్షణ కొరకు భగవత్ ప్రార్థన చేస్తూ యోగాదులను అభ్యసించాలని ఈ మంత్రాల్లో చెప్పబడింది.

**పరిమాగ్నే దుశ్చరితాద్ బాధస్వామా సుచరితే**
**భజ ఉదాయుషా స్వాయుషోదస్థా మమృతాం**
**అను॥** -యజు. 4-23

ఓపరమేశ్వరా ! అన్ని విధాలైన దుష్టాచారాల నుండి తొలగించి ఉత్తమ శీలాచరణ మార్గంలో నన్ను నిలుపుము. సదాచారవంతుడనై జీవన్ముక్తులు - జీవించి ఉండగనే మోక్షానందాన్ని అనుభవించువారు దీర్ఘాయుష్మంతులు అయిన మహా పురుషులను అనుసరించుతూ, దీర్ఘకాలం జీవించి ఉత్తమ జీవితాన్ని పొంది, ఉత్తమ మార్గంలో స్థిరపడుదును గా !

*(.... 16వ పేజి తరువాయి)*
cutting heads rathen than counting them."

[*Quoted in History of freedom Movement,* **R.C.Majumdar,** vol.III.p.226]

*(ఇరు పక్షాలూ దేవుడి మీద కంటే తరువాయి విడత జనాభా లెక్కల మీద దృష్టితోనే పని చేస్తున్నాయని నా నమ్మకం. తలలను లెక్కించటం ద్వారా కాకుండా నరకటం ద్వారా మన పూర్వికులు అమీతుమీ తేల్చేసిన రోజులను తలచుకుని నేను నిట్టూరుస్తున్నాను.)*

మహమ్మదలీ అంతటి మహా నాయకుడే తలలు నరికిన రోజులను తలచుకుని నిట్టూర్చినప్పుడు ఉడుకు రక్తపు ఆయన సోదరులు పట్టి నిట్టూర్పాలతో ఊరుకుంటారా? తమ పూర్వీకుల ఆత్మలు గర్వపడేలా కాఫిర్ల మీద ప్రతాపం చూపకుండా మానుతారా?

అలీగారు నిట్టూర్పు విడిచిన కొద్ది నెలలకే నిజాం రాజ్యంలోని గుల్బార్గాలో తీవ్రమైన మత కల్లోలం లేచింది. ముస్లింల పట్ల ప్రత్యేక పక్షపాతంగల బ్రిటిష్ సర్కారు వారే 1924 సంవత్సరానికి వెలువరించిన ***Indian Annual Register Vol.II,*** 25, 26 పేజీల్లో చెప్పిందానిబట్టి - గుల్బర్గా నగరంలోని అన్ని హిందూదేవాలయాల మీద ముస్లిం మూకల దాడి చేశాయి. మొత్తం 15 ఆలయాల్లో దేవతా విగ్రహాలను పగలగొట్టారు. విశ్వేశ్వరాలయం మీద పడి ఆలయ రథానికి నిప్పు పెట్టారు. 1924 ఆగస్టు 14న 50 హైందవ ఆలయాలను మలినపరిచి, గర్భాలయంలోకి ప్రవేశించి విగ్రహాలను ముక్కలుచేసి, కట్టడాలను కూల్చివేశారు.

ఇది జరిగి నెల తిరక్కుండా వాయువ్య సరిహద్దు రాష్ట్రంలోని పెషావర్ దగ్గరి **కోహత్‌లో** భయానకమైన కల్లోలం చెలరేగింది. పైన ఉటంకించి **IAR 1924**లో ఇచ్చిన వివరాల ప్రకారం - ఒక ముస్లిం పత్రికలో హిందువులను కించవరిచేలా వచ్చిన కవితను దుయ్యపడుతూ సనాతన ధర్మ సభ అనే స్థానిక సంస్థ పేరు మీద ఒక హిందువు కరపత్రం వేశాడు. అందులో కొన్ని అనభ్యమైన, అభ్యంతకరమైన పదాలు ఉన్నాయి. దానిపై మహమ్మదీయులు మండిపడ్డారు. అది గ్రహించి, హిందూ పెద్దలు కొందరు కూడి జరిగిన తప్పిదానికి మహమ్మదీయులకు క్షమాపణ తెలిపారు. అయినా ముస్లింలు శానితించలేదు. అధికారులను కలిసి గట్టి చర్య తీసుకోవాలన్నారు. దానిపై కరపత్రం వేసిన వాడిని అరెస్టు చేసి నాలుగు రోజుల తరువాత జెయిలుమీద విడిచిపెట్టారు. దాంతో ముస్లింలు భగ్గుమని హిందూ జనావాసాల మీద పడ్డారు. 1924 సెప్టెంబరు 9, 10 రెండు రోజులూ హిందువుల ఇళ్లు, ఆస్తులు, దుకాణాలు లూటీ చేసి తగులబెట్టారు. చేతికి చిక్కిన ఆడవారిని ఎత్తుకుపోయి, ధారుణంగా చెరిచారు. తమను వదిలిపెట్టమని ప్రాధేయపడ్డ స్త్రీలను, పురుషులను మతం మారితే తప్ప వదిలేది లేదని షరతు పెట్టి, ఎందరినో బలవంతంగా ఇస్లాంలోకి మార్చారు. అందుకు ఇచ్ఛగించని హిందువులను టోకున ఊచకోత కోసే ప్రమాదం ఉందని గ్రహించిన అధికారులు ఆలస్యంగా కళ్లు తెరిచి ప్రాణాలతో మిగిలిన వేలాది హిందువులను మొదట కంటోన్మెంటుకు, ఆ తరువాత రావల్పిండికి తరలించారు. ఆ రెండు రోజులపాటు లేచిన అల్లర్లు, జరిగిన ఘోరాలు, లూటీలు, రాక్షస కృత్యాలు ఎంత భయానకమైనవంటే సాక్షాత్తూ మహాత్మాగాంధీయే తన అనుంగు సోదరుడు షౌకత్ ఆలీతో కదలివెళ్లి కోహత్‌లో సంయుక్త విచారణ జరిపాడు. దురదృష్టకర ఘటనలు జరిగిన మాట నిజమే కాని హిందువులు రెచ్చగొట్టటం వల్లే ముస్లింలు రెచ్చిపోయారు; కాబట్టి అసలు దోషులు హిందువులేనని షౌకత్ అలీ యథాప్రకారం తన వారిని వెనకేసుకు వచ్చాడు. సాధారణంగా ముస్లింల తప్పులు కానకపోవటంలో ఎప్పుడూ ముందుండే గాంధీగారు కూడా జరిగిన దురంతాలకు చలించిపోయి, విడిగా ఒక ప్రకటనలో ఇలా చెప్పాడు.

"*Quoted in History of Freedom Movement, R.C. Majumdar,* Vol.III, p.231]

*(ఈ రోజుల్లో దేవాలయాలను ధ్వంసం చేసి, విగ్రహాలను పగులగొట్టారు. బలవంతపు మతమార్పిళ్లు అసంఖ్యాకంగా జరిగాయి... ఇస్లాంను స్వీకరించ నిరాకరించిన ఇద్దరు హిందువులను పాశవికంగా హతమార్చారు. సోకాల్డ్ మత మార్పిళ్లను ఒక ముసల్మాన్ సాక్షి ఏమని వర్ణించాడంటే - హిందువులే వచ్చి తమ శిఖలను కత్తిరించి, మెడలోని జంధ్యాలను తెంపమని అడిగారట. ఎందుకంటే వారు రక్షణ కోసం ఆశ్రయించిన ముసల్మాన్లు "హైందవ చిహ్నాలను తొలగించి, మిమ్మల్ని మీరు ముసల్మాన్లుగా ప్రకటించుకుంటే మాత్రమే మిమ్మల్ని కాపాడతామని" వారికి చెప్పారట. హిందువులు నాకు చెప్పిన దానికి విలువ ఇచ్చి చూస్తే అసలు యదార్థం ఇంతకంటే చేదుగా ఉంటుందని నా భయం.)*

# क्रूर भेदभावों से पीछा छुड़ाने का समय

सभ्य समाज के वाहक होने के नाते हमें अपनी बहुत सारी गलतियों को सुधारना होगा।



स्वामी अग्निवेश
सामाजिक कार्यकर्ता

आए दिन प्रथा और परंपरा के नाम पर अपराध होते रहते हैं। व्यक्ति और समाज आपस में लड़ते रहते हैं। इन अपराधों में सबसे ज्यादा जाति संबंधित अपराध हैं। ताजा उदाहरण है- तमिलनाडु में बहन को सिर्फ इसलिए विधवा कर दिया जाना कि उसका पति दलित या दूसरे शब्दों में कहें, तो सामाजिक हैसियत में लड़की से नीची जाति का था। पति-पत्नी, दोनों इंजीनियर थे, पर उनकी यह प्रगतिशीलता लड़की पक्ष वालों को रास नहीं आई और सरेआम उन्होंने लड़के की हत्या करा दी। कुछ इसे ऑनर किलिंग का नाम देते हैं, पर यह पाशविकता से अधिक कुछ नहीं। यह ऐसा पहला मामला नहीं है। आए दिन धर्म, जाति तथा लिंग को आधार बनाकर हत्याएं की जा रही हैं। अक्सर ऐसी हत्याएं तब अंजाम दी जाती हैं, जब लड़की सामाजिक रूप से तथाकथित उच्च वर्ण की हो या स्थानीय स्तर पर वह जाति वर्चस्व वाली जाति के रूप में स्थापित हो। पश्चिमी उत्तर प्रदेश, हरियाणा, राजस्थान और पंजाब इस तरह की हत्याओं के लिए कुख्यात रहे हैं। लेकिन मीडिया दबाव, युवाओं की स्वतंत्र सोच और समाज द्वारा छोटे स्तर पर ही सही, बदलाव की स्वीकृति से हालात बदलने लगे हैं।

किसी भी कारण से अथवा दृष्टि से हत्या को उचित नहीं ठहराया जा सकता। यदि आप किसी को जीवन दे नहीं सकते, तो उसकी हत्या का अधिकार भी आपको नहीं है। हमारे बीच जो भेदभाव हैं, वे न तो ईश्वर के बनाए हुए हैं और न ही प्राकृतिक हैं। ये सारे भेदभाव हमने ही बनाए हैं। भेदभाव की यह व्यवस्था इतिहास की सबसे बड़ी गलती है। हमें यह भी समझना होगा कि धर्म, जाति, भाषा, लिंग आदि के आधार पर विभाजनों के पीछे स्वार्थ निहित था। उसी स्वार्थ की पूर्ति के लिए हमें अनेक खांचों में उसी तरह बांटा गया, जैसे एक टैक्स कलेक्टर विभिन्न आय वर्ग को बांटता है। सभ्य समाज के वाहक होने के नाते हमारा यह कर्तव्य है कि हम उन गलतियों को सुधारें।

वर्तमान दौर ग्लोबल गांव तथा *वसुधैव कुटुंबकम्* का है और हम विपरीत धारा में नहीं चल सकते। मेरी नजर में प्रेम विवाह तो आदिकालीन भारतीय स्वयंवर प्रथा का आधुनिक रूप है। इस तरह के विवाहों को सरकारी व सामाजिक स्तर पर बढ़ावा दिया जाना चाहिए। साथ ही विद्यालयों और विश्वविद्यालयों में ऐसे विषयों पर संवाद को बढ़ावा दिया जाना चाहिए, ताकि भविष्य की पीढ़ियां मानसिक विकलांगता की शिकार न हों। धर्म और जाति के ठेकेदारों के बीच भी राष्ट्रीय स्तर पर खुले सेमिनार आयोजित किए जाएं, जिससे इन मुद्दों पर उनके विचार दुनिया भर में जाने जा सकें। आज के युवाओं को मोबाइल और कपड़े की आधुनिकता से आगे बढ़कर मानसिक रूप से आधुनिक बनाने की जरूरत है। समय आ गया है कि हम खुद को सभी तरह के ऐतिहासिक पूर्वाग्रहों से मुक्त करें। यह पूरी दुनिया में सह-अस्तित्व वाले शांतिपूर्ण समाज की स्थापना के लिए भी जरूरी है।

(ये लेखक के अपने विचार हैं)

**Dateof Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month**

**आर्यजीवन 03-04-2016** Registered-Reg. No. HD/783/2015-17 RNI.No.52990/93

# ఆర్య జీవన్

హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక

Editor: **Vithal Rao Arya,** M.Sc. LL.B., Sahityaratna

Arya Prathinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad-95.

Phone No 040-24753827, 66758707, Fax: 040-24557946

Annual subscription Rs. 100/- సంపాదకులు - విఠల్‌రావు ఆర్య, ప్రధాన్ సభ

## वैदिक समाजवाद

# इसे क्यों पढ़ें ?



समाज में क्रान्तिकारी परिवर्तन की दो एकांगी दिशाएं रही हैं । एक धार्मिक जगत की दिशा रही है, व्यक्ति व्यक्ति में शील, सदाचार की भावना जगाकर और दूसरी दिशा है मार्क्सवादी विचारधारा की, उत्पादन सम्बन्धों को राज्य क्रान्ति से बदलकर । महर्षि दयानन्द द्वारा प्रतिपादित वैदिक विचार सरणि एकांगी के बदले सर्वांगीण है । इसमें व्यक्ति की आध्यात्मिक चेतना का बदलाव जितना जरूरी है उतना ही सामाजिक राजनैतिक हस्तक्षेप द्वारा वर्णाश्रम व्यवस्था लागू करना है- उत्पादन सम्बन्धो को सुधारते रहने के लिए पहली विधा सन्ध्या की है तो दूसरी यज्ञ की । व्यक्ति में ईश्वरोपासना द्वारा सौम्य आध्यात्मिक अग्नि प्रज्ज्वलित करना और साथ-साथ सामाजिक संगठन एवं संघर्ष की यज्ञाग्नि धधकाये रखना । दोनों परस्पर पूरक हों-विरोधी नही ।

हमने क्या देखा-धार्मिक जगत समाजवादी क्रान्ति को नास्तिक निन्दनीय बताकर मिटा देना चाहता है । दूसरी ओर समाजवादी क्रान्ति के प्रणेता कार्लमार्क्स ईश्वर तथा धर्म को अफीम बताकर मिटा देना चाहते हैं । महर्षि दयानन्द का वैदिक समाजवाद दोनों का सुन्दर समन्वय करता है । धर्म को मूर्तिपूजा एवं गुरुडम के पाखण्डवाद-भाग्यवाद, जातिवाद, अवतारवाद तथा साम्प्रदायिकता आदि-आदि से बचाकर सनातन सत्यादि मूल्यों की ओर लाते हैं और साथ ही शोषण एवं विषमता पर आधारित उत्पादन-वितरण की अन्यायकारी व्यवस्था को बदलने के लिए उत्पादन के साधनों पर वैयक्तिक के बदले सामाजिक, सामुदायिक स्वामित्व की प्रतिष्ठा करते हैं ।

महर्षि दयानन्द की वैचारिक विरासत को आत्मसात करने वाले वेदों के अप्रतिम विद्वान् स्वामी समर्पणानन्द पूर्वनाम (पं. बुद्धदेव विद्यालंकार) की विशेष भूमिका रही-उस विरासत को आगे ले जाने की। हमारी आपकी भूमिका होनी चाहिये इसकी व्यावहारिक व्याख्या कर लागू करने की, उसे सामाजिक बदलाव के लिए प्रासंगिक बनाने की।

इसलिये आइये, महर्षि दयानन्द रचित सत्यार्थप्रकाश के अन्त में स्वमन्तव्यामन्तव्य प्रकाश के इस क्रान्तिकारी उद्घोष को विश्व-पटल पर अंकित कर दें-

*मनुष्य उसी को कहना कि जो मननशील होकर स्वात्मवत् अन्यों के सुख-दुःख और हानि-लाभ को समझे । अन्यायकारी बलवान से भी न डरें और धर्मात्मा निर्बल से भी डरता रहे । इतना ही नहीं किन्तु अपने सर्वसामर्थ्य से धर्मात्माओं की चाहे वे महाअनाथ, निर्बल और गुणरहित हों उनकी रक्षा, उन्नति, प्रियाचरण और अधर्मी चाहे चक्रवर्ती सनाथ महाबलवान और गुणवान भी हो तथापि उसका नाश अवनति और अप्रियाचरण सदा किया करे अर्थात् जहाँ तक हो सके वहाँ तक अन्यायकारियों के बल की हानि और न्यायकारियों के बल की उन्नति सर्वथा किया करें । इस काम में चाहे उसको कितना ही दारुण दुःख प्राप्त हो, चाहे प्राण भी भले ही जावें परन्तु इस मनुष्यपन रूप धर्म से पृथक कभी न होवें।*

*-स्वामी अग्निवेश*

**THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR**

*Editor* **Vithal Rao Arya • acharyavithal@gmail.com, Mobile : 09849560691**

సంపాదకులు : శ్రీ విఠల్‌రావు ఆర్య, ప్రధాన్, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్‌బజార్, హైదరాబాదు-95. Ph: 040-24753827, Email : acharyavithal@gmail.com

संपादकः श्री विट्ठलराव आर्य प्रधान सभा ने सभा की ओर से आकृति प्रेस चिक्कडपल्ली में मुद्रित करवा कर प्रकाशित किया ।

प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-95.